www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం | 25 | ఆగస్టు | 2026 | పేజీలు: 08



## అన్ని శాఖల ఉద్యోగులకు
# ముఖ గుర్తింపుతో హాజరు

**25న జిల్లా వ్యాప్తంగా సామూహికంగా మొక్కలు నాటాలి**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



**నల్గొండ, అక్షిత ప్రతినిధి:** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు ఇకపై ముఖ గుర్తింపు యాప్ ద్వారా హాజరు ఇవ్వాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు తీసుకున్న అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ సమయ పాలన, పారదర్శకత బాధ్యతను పెంపొందించడంలో భాగంగా అధికారులు, ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండేలా సెప్టెంబర్ 1 నుండి కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న అన్ని కార్యాలయాలలో అధికారి మొదలుకొని, వాచ్ మెన్ వరకు ముఖ గుర్తింపు హాజరు అమలు చేస్తున్నట్లు చెప్పారు. అందువలన అన్ని శాఖల ఉద్యోగులందరు ఈ యాప్ లో నమోదు కావాలని, ఇకపై ఈ ఆప్ ఆధారంగానే ఉద్యోగుల జీతాలు, ఇతర బిల్లులను పాస్ చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 25న జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాల్లో వనమహోత్సవం కింద సామూహికంగా మొక్కలు నాటాలని ఆదేశించారు. అటవీ, గ్రామీణాభివృద్ధి, స్థానిక సంస్థల ఆధ్వర్యంలో ఈ బాధ్యతను చేపట్టి మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 60 శాతం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందని, ఈ సంవత్సరం వనమహోత్సవం కింద జిల్లాలో 57 లక్షల 70 వేల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, ఉదయం 10 నుంచి 11 గంటల లోగా ఈ కార్యక్రమం చేపట్టాలని, మండలాల ప్రత్యేక అధికారులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాలని చెప్పారు.

ఇందిరమ్మ ఇండ్ల రెండో విడతలో భాగంగా గుడిసెల స్థానంలో ఇండ్లకు గుర్తించిన అర్హులైన లబ్ధిదారుల వివరాలను వారంలో మంజూరు ఇచ్చే విధంగా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని ప్రతిపాదనలు తెప్పించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డిని ఆదేశించారు .

ఇకపై అన్ని శాఖలు టి- ఫైబర్ నెట్వర్క్ ను ఉపయోగించాలని కలెక్టర్ అన్నారు . ఈ నెల 30న నిర్వహించనున్న నీట్ పరీక్షను ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని చెప్పారు. ఆర్ సి ఓ లు, జిల్లా కోఆర్డినేటర్లు అన్ని హాస్టల్లో ఖాళీలన్నింటిని భర్తీ చేయాలన్నారు. జిల్లా అధికారులందరూ ప్రతి నెల 5 లోగా టూర్ డైరీలు సమర్పించాలని ఆదేశించారు. పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు ..మిగతా 2లో



## పచ్చదనం
# పరిఢవిల్లాలి

**వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి**

**రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**మంచిర్యాల,అక్షిత బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం -2026 కార్యక్రమంలో భాగంగా కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం రాష్ట్ర మంత్రి ఛాంబర్ నుండి, హైదరాబాద్ నుండి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వినయ్ కుమార్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అటవీ అధికారులతో వనమహోత్సవం- 2026 లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 56 శాతం లక్ష్యాలను పూర్తి చేయడం జరిగిందని ..మిగతా 2లో



## వర్షాలు కురవాలి
# పంటలు పండాలి

**మిల్లర్ల వరుణ యాగం**





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు క్షేమంగా ఉండాలని కోరుకుంటూ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ పట్టణంలో సహస్ర ఘటాభిషేకం, వరుణ యాగం నిర్వహించడం శుభపరిణామన్నారు. స్థానిక శివాలయంలో కలశాలతో (సహస్ర ఘటాలు) స్వామివారికి విశేష అభిషేకం నిర్వహిస్తూ, వర్షాప్రాప్తి కోసం వరుణ యాగాన్ని శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుందన్నారు. ప్రకృతి అనుకూలించి పొలాలు పచ్చగా ..మిగతా 2లో

# రహదార్లకు మహర్దశ

**బల్మూర్‌లో రూ.146.71 కోట్ల రహదారి పనులకు శంకుస్థాపన**

**మంత్రులు కోమటిరెడ్డి, జూపల్లి**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూర్‌లో రూ.146.71 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న మూడు (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రహదారి పనులకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేశారు. వనపర్తి-1 ప్యాకేజీ కింద అచ్చంపేట ఫేజ్-1లో ఈ పనులను చేపట్టనున్నారు.

**మూడు రహదారి పనులు ఇవీ..**

రూ. రూ.32.99 కోట్లతో అమ్రాబాద్-- తొల్పలపల్లి ..మిగతా 2లో

## రహదార్లకు మహర్దశ

**మొదటి పేజీ తరువాయి...**



రహదారి: పదర, వాంకేశ్వరం, చిట్లముకుంట, ఉడిమిల్ల, ఇప్పలపల్లి గ్రామాల మీదుగా కిలోమీటర్ 0/000 నుంచి 34/200 వరకు రహదారిని బలోపేతం చేయనున్నారు. రూ.35.71 కోట్లతో బల్మూర్--నాగర్‌కర్నూల్ పీడబ్ల్యూడీ రహదారి: బల్మూర్, గోడల్, తుమ్మన్‌పేట గ్రామాల మీదుగా రహదారిని రెండు లేన్లుగా విస్తరించనున్నారు. రూ.78.01 కోట్లతో అచ్చంపేట--రాకొండ (ఉప్పునుంతల మీదుగా) రహదారి: ఉప్పునుంతల, మొల్గర, పెద్దాపూర్, మామిళ్లపల్లి, రాకొండ గ్రామాల మీదుగా రెండు లేన్లుగా విస్తరించనున్నారు.

## అన్ని శాఖల ఉద్యోగులకు ముఖ గుర్తింపుతో హాజరు

**మొదటి పేజీ తరువాయి...**

స్పందించి వివరణ పంపించాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలోని హాస్టళ్లను తనిఖీ చేయాలని, మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఎంపీడీవోలు హాస్టల్లలో విద్య, భోజనం, పరిశుభ్రతపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వివిధ స్థాయిల లో వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో సీఎం ప్రజావాణి 28, మండల స్థాయిలో 190 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, సంబంధిత అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 58, ఇతర శాఖలకు 58, మొత్తం 116 ఫిర్యాదులు స్వీకరించారు.

## వర్షాలు కురవాలి పంటలు పండాలి

**మొదటి పేజీ తరువాయి...**

కళకలాడాలన్నారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, బండారు కుశలయ్య, పట్టణ రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి భోగవెల్లి వెంకటరమణ చౌదరి, కోశాధికారి గందె రాము స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్లు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై యజ్ఞక్రతువులో పాల్గొని పట్టణ రైతాంగం సంతోషంగా ఉండాలని ప్రార్థించారు.

## పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలి

### మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం మట్టేవాడ ప్రభుత్వఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా భోజనం నాణ్యత, రుచి, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భోజన తయారీ, వడ్డింపు ప్రక్రియలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

విద్యార్థులకు అందుతున్న భోజనం విషయంలో ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు.

# పచ్చదనం పరిఢవిల్లాలి

**మొదటి పేజీ తరువాయి...**

కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషి చేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లోటు వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నిర్దేశిత లక్ష్యాలను చేరుకోలేకపోయామని, ఇక నుండి కురిసే వర్షాల నీటిని ఒడిసిపట్టి, నిల్వచేసి సెప్టెంబర్ చివరి వారం లోగా 100 శాతం లక్ష్యాలను సాధించాలని తెలిపారు. అటవీ శాఖ నర్సరీలలో తగినన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయని, గుర్తించబడిన ప్రాంతాలలో ఎంపిక చేసిన మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలను నాటడమే కాకుండా సంరక్షణ కూడా చేపట్టాలని, నాటిన ప్రతి మొక్క బ్రతికేలా చూడాలని, పశువులు, జంతువుల నుండి కాపాడేందుకు నాటిన మొక్కలకు ట్రీగార్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అర్బన్ ఫారెస్ట్ లలో విరివిగా మొక్కలు నాటాలని, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేయాలని, దేవాలయాల ప్రాంగణాలలో ప్రత్యేకమైన ఎంపిక చేసిన మొక్కలను నాటేందుకు అటవీశాఖ అధికారులు




కృషి చేయాలని తెలిపారు. వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయడంలో భాగంగా ప్రజలందరికీ తెలిసే విధంగా మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవం- 2026 లో భాగంగా 41 లక్షల మొక్కలను లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటి వరకు 27 లక్షల మొక్కలను నాటడం జరిగిందని, నిర్ణీత గడువులోగా 100 శాతం లక్ష్యాలను సాధించే దిశగా అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



### ప్రజావాణికి 66 ఫిర్యాదులు

### జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్

**గద్వాల అక్షిత న్యూస్:** ప్రజావాణిలో అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ ఆదేశించారు.

సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావుతో కలిసి ప్రజల నుంచి మొత్తం (66) అర్జీలను స్వీకరించారు.

ప్రజలు సమర్పించిన దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజావాణి అర్జీలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

జిల్లా అధికారులు మండల స్థాయిలో ప్రజావాణి అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,మండల అధికారుల నుంచి ప్రతి వారం అర్జీల పరిష్కారంపై నివేదికలు తీసుకుని సమీక్షించాలని ఆదేశించారు.అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

అదేవిధంగా ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.జిల్లాకు సంబంధించిన సెన్సస్ నివేదికలను సంబంధిత శాఖలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పక్కాగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని తెలిపారు.

ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఒక లబ్ధిదారునికి అదనపు కలెక్టర్ ట్రైసైకిల్‌ను అందజేశారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రాజ్ కుమార్,మనోజ్ కుమార్ రెడ్డి, ఏ.ఓ మంజుల, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** చందుర్తి మండలం లింగంపేట గ్రామ పరిధిలో శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం మృతి చెందిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..రుద్రంగి మండల కేంద్రానికి చెందిన షాదుల్లా కుటుంబం వివాహ వేడుకకు హాజరయ్యేందుకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన రక్తసంబంధీకులు నలుగురు మృతి చెందారు.

ప్రమాదంలో షాదుల్లాతో పాటు ఆయన భార్య హాసీనా, మరో హాసీనా, పదో తరగతి చదువుతున్న చిన్నారి మృతి చెందడం బాధాకరమని విప్ పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించినప్పటికీ, పరిస్థితి విషమించడంతో ఒక్కొక్కరుగా మృతి చెందారని తెలిపారు.

వేములవాడ పట్టణంలోనీ ఏరియా ఆసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బిగితే పరామర్శించి, ఓదార్చారు. మృతదేహాలకు నివాళి అర్పించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందజేస్తామని తెలిపారు..

ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు ముందు, వెనుక సీట్లలో ఉన్నప్పటికీ సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు.

**రాష్ట్ర పోలీసు శాఖ ప్రయాణికుల భద్రత పై అవగాహన కల్పించడానికి అరైవ్**

అలైవ్ కార్యక్రమం నిర్వహించిందని తెలిపారు...ఇంటి నుంచి బయలుదేరిన ప్రతి ఒక్కరూ తమ కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారనే విషయాన్ని గుర్తుంచుకుని సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఒకే ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు రక్తసంబంధీకులు మృతి చెందడం అత్యంత బాధాకరమైనశీదన్నారు., మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవండుతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు...

ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించి, వేగ నియంత్రణ పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలి అని విప్ విజ్ఞప్తి చేశారు..

# గంగారం గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

## పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని గంగారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన గూడ మంగమ్మ--మల్లేష్ దంపతుల ఇంటి గృహప్రవేశ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. గంగారం గ్రామపంచాయతీ పరిధిలో



అర్హులైన పేద కుటుంబాలకు రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి పేద కుటుంబం సొంత ఇంటిని నిర్మించుకొని ఆత్మగౌరవంతో జీవించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గ్రామస్తుడికి చేరేలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సర్పంచ్ కోరారు. కేఎల్ఆర్ గారి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు గంగారం గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతుండటం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, ఉపసర్పంచ్ మహేందర్, గ్రామ కార్యదర్శి మహేష్, వార్డు సభ్యులు ఎం. మోహన్, ఎం. రవి, ఎం. ధర్మ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గూడ మంగమ్మ--మల్లేష్, ఆగమయ్య, యాదయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి సింగరేణి కాలనీలో ఘనంగా పోచమ్మ బోనాలు

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి సింగరేణి కాలనీలో నెలకొన్న పోచమ్మ తల్లి ఆలయం అమ్మవారికి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయ బద్ధంగా బోనాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీవాసులు మంగళ వాయిద్యాలతో మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి, పోతురాజు కు నైవేద్యాలు సమర్పించారు. శివసత్తులపూనకాలుపోతురాజుల విన్యాసాలు ఈ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. కాలనీ అంతా పండుగ





వాతావరణం నెలకొనగా పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాల సమర్పించి అమ్మవారి ఆశీస్సులతో కాలనీ కుటుంబ సభ్యులకు అష్టైశ్వర్యాలు ,ఆయురారోగ్యాలతో ,సుఖశాంతులతోసంతోషంగా ఉండాలని వేడుకున్నారు. కాలనీలో పోచమ్మ తల్లి బోనాల పండుగను విజయవంతం చేసిన కాలనీ కుటుంబ సభ్యులు , బంధుమిత్రులకు పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉప్పల్ జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా పద్మావతి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, ఆగస్టు 24:** ఉప్పల్ జడ్పీహెచ్ఎస్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా సుదీర్ఘకాలం సేవలందించిన జి. పద్మావతి పదవీ విరమణ సందర్భంగా సోమవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పద్మావతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొం దించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి పద్మావతి అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఉప్పల్ జడ్పీహెచ్ఎస్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా, ఉప్పల్ జోనల్ కార్యదర్శిగా ఆమె బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని తెలిపారు. విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడంలో పద్మావతి చేసిన కృషి ప్రత్యేకంగా గుర్తుండిపోతుందని ఎమ్మెల్యే అన్నారు. విద్యారంగానికి ఆమె అందించిన విశేష సేవలకు గుర్తింపుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం పద్మావతి ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఆమె భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. అశోక్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొని పద్మావతిని అభినందించి, పదవీ విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆమె విద్యారంగానికి, విద్యార్థుల క్రీడాభివృద్ధికి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.

# కాలనీ అభివృద్ధే లక్ష్యంగా సాయినగర్ సంక్షేమ సంఘానికి నూతన కమిటీ



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, ఆగస్టు 24:** ఉప్పల్‌లోని శ్రీ సాయినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్య నిర్వాహక కమిటీ ఎన్నికలు సోమవారం ఉత్సాహభరిత వాతావరణంలో ఏకగ్రీవంగా జరిగాయి. కాలనీ సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా నిర్వహించిన ఈ ఎన్నికల కార్యక్రమానికి కాలనీవాసులు, పెద్దలు అధిక సంఖ్యలో హాజరై తమ ఐక్యతను చాటుకున్నారు. కాలనీ సభ్యులందరి ఏకాభిప్రాయంతో నూతన కార్యనిర్వాహక వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా రామిండ్ల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా తడోజు సోమరాములు, కోశాధికారిగా మద్దూరి చంద్రశేఖర్ (రాజు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాలనీ అభివృద్ధి, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసే సమర్థులైన నాయకులను ఎన్నుకోవడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. నూతన కార్యవర్గ సభ్యులకు కాలనీ సభ్యుల తరఫున శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాలనీలో మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్య నిర్వహణ, భద్రత, రహదారులు, వీధి దీపాలు, తాగునీరు తదితర సమస్యల పరిష్కారంతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కాలనీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి సహకారంతో సమష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు. కాలనీ సంక్షేమం, అభివృద్ధి కోసం నూతన కమిటీకి పూర్తి సహకారం అందిస్తామని సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు. ఏకగ్రీవ ఎన్నికలు జరగడం కాలనీలోని ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ ఎన్నికల కార్యక్రమం కాలనీ ముఖ్య నాయకులు జి. అశోక్‌రెడ్డి, వై. రాజిరెడ్డి, పి. కుమార్, కే. రామయ్య, ఎస్. ఉదయ్‌కుమార్, ఎస్. శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో, పర్యవేక్షణలో ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించారు. నూతన కమిటీ కాలనీ అభివృద్ధికి మరింత సమర్థవంతంగా పనిచేయాలని పలువురు ఆకాంక్షించారు.

## రైతు వేదికలో ప్రజావాణి.. సమస్యల స్వీకరణ



**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా సోమవారం అడవిదేవులపల్లి రైతు వేదికలో మండల నోడల్ అధికారి ఎంపీడీవో హందాని ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రజావాణి నిర్వహించారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలు, వినతిపత్రాలను అధికారులకు సమర్పించారు.అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులకు పంపించి,తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఆదేశించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల స్థాయి ప్రజావాణి నిర్వహించబడుతుందని తెలిపారు.గ్రామాలకు సంబంధించిన రెవెన్యూ, పంచాయతీ, తాగునీరు, విద్యుత్, సంక్షేమం తదితర సమస్యలను ప్రజావాణి ద్వారా పరిష్కరించుకోవాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాగ్యా నాయక్,ఎస్హెచ్ఓ వి. శేఖర్,ఎంపీఓ ఎం.డి.మోసీన్ బిన్ అహ్మద్,ఎస్సై శేఖర్, పర్యవేక్షకులు బి.వెంకట్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ శంకర్,సీఓ ఉమ మహేశ్వరరావు వివిధ శాఖల మండల అధికారులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తొర్రూర్ మండలంలో ఆహార భద్రత స్మార్ట్ కార్డుల పంపిణీ



**తొర్రూర్ అక్షిత న్యూస్:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలో లబ్ధిదారులకు ఆహార భద్రత స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తొర్రూర్ పట్టణ అభివృద్ధిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభమై శరవేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. అలాగే ఆడిటోరియం పనులు పూర్తయ్యాయని, మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి కోసం అధిక నిధులు తీసుకురావడం జరిగిందన్నారు.

తొర్రూర్ పట్టణంలోని సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి త్వరలో శంకుస్థాపనలు చేసి పనులను ప్రారంభించి పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఇక ప్రతిపక్ష నాయకుల విమర్శలపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందిస్తూ.. ప్రభుత్వం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంటే చూసి ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు అభివృద్ధి జరగడం లేదంటూ, ఎమ్మెల్యే స్థానికంగా ఉండడం లేదంటూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.

## తుంగతుర్తిలో 'సర్' ప్రోగ్రాంను
# 100% విజయవంతం చేయాలి

**టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండేటి మల్లన్న**

**ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో 'సర్' రివ్యూ కార్యక్రమం**

**మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహణ**

**మండల అధ్యక్షులు, సూపర్‌వైజర్లతో ముఖాముఖి సమీక్ష**



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రమైన తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 'సర్' ప్రోగ్రాంపై కీలక రివ్యూ (సమీక్షా) కార్యక్రమం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు నేతృత్వంలో, నియోజకవర్గ సర్ కో-ఆర్డినేటర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ రివ్యూ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండేటి మల్లన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, మండల-పట్టణ నాయకులు, సర్ కమిటీ బూత్ లెవెల్ సూపర్‌వైజర్లు, బీఎల్‌ఏలు, గ్రామ సర్పంచులు మరియు ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండేటి మల్లన్న మాట్లాడుతూ.. ముఖ్య నాయకులు మీనాక్షి రాజన్ గారి ఆదేశాల మేరకు ఈ ప్రతిష్టాత్మకమైన 'సర్' ప్రోగ్రాంను ఈరోజు నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ రివ్యూ కార్యక్రమంలో భాగంగా కొండేటి మల్లన్న గారు నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులను, సర్ ప్రోగ్రాం సూపర్‌వైజర్లను ముఖాముఖిగా అడిగి క్షేత్రస్థాయి వివరాలను తెలుసుకున్నారు. వారి మండలాల్లో కార్యక్రమం ఎలా సాగుతోంది, ఎదురవుతున్న సవాలు ఏమిటనే విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారి నుంచి కీలక సలహాలు, సూచనలను స్వీకరించి, పలు మార్గదర్శకాలను అందించారు.

ప్రతి మండలంలో బూత్ సూపర్‌వైజర్లు, బీఎల్‌ఏలు, ఇన్‌చార్జీలు ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లను భాగస్వామ్యం చేస్తూ ఈ ప్రోగ్రాంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఏ చిన్న పొరపాటుకు తావివ్వకుండా 100% ఖచ్చితమైన ఫలితాలు రాబట్టాలని ఆయన ముఖ్య సూచనలు చేశారు. నాయకులు, కార్యకర్తలు అంతా ఒకే తాటిపైకి వచ్చి కష్టపడి పనిచేస్తే.. 'సర్' ప్రోగ్రాం అమలులో తెలంగాణ రాష్ట్రంలోనే తుంగతుర్తి నియోజకవర్గం అగ్రస్థానంలో నిలుస్తుందని మల్లన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో తొమ్మిది మండలాలకు చెందిన మండల కమిటీ అధ్యక్షులు తిరుమలగిరి మండల కమిటీ అధ్యక్షులు సుంకరి జనార్దన్, మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు గౌడ్, అడ్డ గూడూరు మండల కమిటీ అధ్యక్షులు నర్సిరెడ్డి, నాగారం మండల పార్టీ అధ్యక్షులు వెంకట బిక్షం యాదవ్, తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షులు రేగడి రవి, నూతనకల్ మండల కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి, మద్దిరాల మండల కమిటీ అధ్యక్షులు వెంకన్న యాదవ్, జాజిరెడ్డిగూడెం మండల కమిటీ అధ్యక్షులు మధుకర్ రెడ్డి, శాలిగౌరారం మండల కమిటీ అధ్యక్షులు ధనుంజయ్, తిరుమలగిరి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, పత్తేపురం సుధాకర్, ప్రజాప్రతినిధులు గ్రామ సర్పంచ్ ధరావతు చిరంజీవి, పార్టీ ముఖ్య నాయకులు గుగులోతు సుధాకర్, బానోతు రాములు నాయక్, విజయ్, బూతు లెవెల్ సూపర్వైజర్లు, బి ఎల్ ఎ లు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ కోర్టు ప్రాంగణంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు వెంకటేశ్వర్లు న్యాయవాదులకు హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి న్యాయవాది హెల్త్ కార్డును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పిస్తూ,వారి ఆరోగ్య భద్రతకు రక్షణగా నిలుస్తున్నారని తెలిపారు. అదే విధంగా 2026--27 సంవత్సరానికి కూడా హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కొనసాగించారన్నారు.

ఈ నేపథ్యంలో హెల్త్ కార్డులను న్యాయవాదులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. హెల్త్ కార్డుల ద్వారా అనారోగ్యం లేదా అత్యవసర వైద్య పరిస్థితులు ఎదురైన సమయంలో న్యాయవాదులు ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా, అర్హత మేరకు మెరుగైన వైద్య సదుపాయాలను పొందే అవకాశం ఉంటుందని వివరించారు. సీనియర్ అడ్వకేట్ లింగంపల్లి అంజయ్య తొలి హెల్త్ కార్డును అందుకొని ఆనందం వ్యక్తం చేశారు. హెల్త్ కార్డుల ద్వారా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో కూడా వైద్య సేవలు పొందే అవకాశం ఉండటం న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరమని పలువురు న్యాయవాదులు అన్నారు, కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఈసరం కరుణాకర్, ప్రధాన కార్యదర్శి జంగిలి ఎల్లయ్య, జాయింట్ సెక్రటరీ రాయారపు భాస్కర్, కోశాధికారి రెడ్డిపల్లి సైదులు, కేంద్ర ప్రభుత్వ న్యాయవాదులు మట్టయ్యదుపాటి, గూడూరు శ్రీనివాస్, డి.రాజశేఖర్, డి.బాలునాయక్, మస్తాన్‌అలీ, ఎండి.ఇక్బాల్, పేయ్యల ప్రసాద్, విగ్రహాల సుధాకర్, కొంక వెంకన్న, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్**



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తుల స్వీకరించారు. జిల్లాలోని సిర్పూర్ – టి మండల కేంద్రానికి చెందిన షకీల్ హుస్సేన్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో క్యాటరింగ్ సప్లై చేసిన దానికి సంబంధించిన బిల్లుల చెల్లింపు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం దూరాతండా గ్రామ ప్రజలు తమ గ్రామ ఆశా కార్యకర్తను తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన రైతులు తమ ఆర్.ఓ.ఎఫ్.ఆర్. భూములలో బోర్లు వేసుకున్నామని, విద్యుత్ సరఫరా అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన మసాడె అరుణ్ తన కుమారుడికి గురుకుల విద్యాలయంలో సీటు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దహేగాం మండలం కమ్మరపల్లి గ్రామానికి చెందిన జరుపుల సురేష్ తన తండ్రి పేరిట గల భూమిని తన పేరిట విరాసత్ మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పెంచికలపేట మండలం గుండెపల్లి గ్రామానికి చెందిన తలండి ముత్తుబాయి తాము సాగు చేస్తున్న ప్రభుత్వం భూమికి తమ పేరిట పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



# ప్రతి వ్యక్తి, ప్రతి ఇంటికి ఒక మొక్క అందించేలా విస్తృతంగా వన మహోత్సవ కార్యక్రమాలు చేపట్టాలి

## అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ




**రంగా రెడ్డి అక్షిత బ్యూరో:** వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 56.46 శాతం మొక్కల పెంపకం పూర్తయిందని ఈ నెల 25న నిర్వహించనున్న ప్రత్యేక వన మహోత్సవ కార్యక్రమం ద్వారా నిర్దేశిత లక్ష్యానికి అదనంగా కనీసం 10 శాతం మేర మొక్కలు నాటేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి సూచించారు.వన మహోత్సవం కార్యక్రమం అమలు పై సోమవారం అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా మంత్రి జిల్లా వారీగా మొక్కలు నాటే లక్ష్యాలు ఇప్పటి వరకు సాధించిన పురోగతిని సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 23వ తేదీ నాటికి రంగారెడ్డి జిల్లాలో 78.540 లక్షల మొక్కలు నాటే లక్ష్యానికి గాను 45.287 లక్షల మొక్కలు నాటి 57.66 శాతం సాధన నమోదైనట్లు సమీక్షలో వెల్లడైంది.

రాష్ట్రవ్యాప్తంగా 1606.286 లక్షల మొక్కల లక్ష్యానికి గాను 906.853 లక్షల మొక్కలు నాటి 56.46శాతం సాధన నమోదైంది.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 25న నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించి, "ఒక్క వ్యక్తికి ఒక మొక్క -- ఒక్క ఇంటికి ఒక మొక్క" అనే విధంగా ప్రజల భాగస్వామ్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని సూచించారు.

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఎన్‌సీసీ విద్యార్థులు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, పరిశ్రమల ప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వీఐపీలు, రైతులు, యువత, సామాజిక సంస్థలు, మీడియా ప్రతినిధుల ను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు.

### దేవాలయాల్లో ప్రత్యేకంగా మొక్కలు నాటాలి

దేవాలయాలకు ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన వృక్ష జాతులను గుర్తించి, ఆయా చెట్ల మొక్కలను సేకరించి దేవాలయ ప్రాంగణాల్లో నాటాలని మంత్రి సూచించారు. దీనివల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు సంప్రదాయంగా ప్రాధాన్యత కలిగిన వృక్ష జాతులను సంరక్షించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

ఆరోగ్యకరమైన, నాణ్యమైన మొక్కల పంపిణీ అన్ని నర్సరీల్లో తగినంత మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలకు ఆరోగ్యకరమైన, నాణ్యమైన మొక్కలను మాత్రమే పంపిణీ చేసి నాటించాలని అధికారులను ఆదేశించారు. మొక్కల సేకరణ, రవాణా, గుంతల ఏర్పాటు, నాటడం, అనంతరం నీటి వసతి కల్పించడం వంటి అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.

పట్టణ ప్రాంతాల్లో అర్బన్ ఫారెస్టులకు ప్రాధాన్యత పట్టణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంచేందుకు అర్బన్ ఫారెస్టుల ఏర్పాటును ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. మున్సిపాలిటీల పరిధిలో ప్రజల భాగస్వామ్యంతో పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టి పట్టణాల్లో పచ్చదనాన్ని మరింత పెంచాలని ఆదేశించారు.

### చెరువుల పరిసరాల్లో తాటి మొక్కల పెంపకం

తాటి మొక్కలను చెరువుల పరిసర ప్రాంతాల్లో, అలాగే గౌడ సమాజానికి చెందిన భూముల్లో నాటేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

### భూగర్భ జలాల పెంపుపై ప్రత్యేక దృష్టి

ఈ సీజన్‌లో తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో మొక్కల పెంపకంతో పాటు భూగర్భ జలాల పెంపుపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. నీటి సంరక్షణకు అనువైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ నీటి నిల్వ మరియు భూగర్భ జలాల పెంపునకు అవసరమైన గుంతలు, ఇతర చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ నెల 25న నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, మొక్కల సేకరణ, రవాణా, గుంతల ఏర్పాటు, మొక్కలు నాటడం, నీటి సదుపాయం తదితర ఏర్పాట్లను పూర్తిచేసి కార్యక్రమాన్ని పెద్దఎత్తున విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కే. కిరణ్మయి, జిల్లా అటవీ అధికారి శివ ఆశిష్ సింగ్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, డి.ఈ.ఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి సుజాత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రముఖ కవి రచయిత డాక్టర్ బుక్కా సత్యనారాయణకు

# ప్రజా కవి బిరుదు జాతీయ పురస్కారం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :** హైదరాబాద్ లో తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాలు హైదరాబాదులో ద సిటీ పార్క్ హోటల్ నాంపల్లిలో జాతీయ పురస్కారాలు అందజేశారు. ఈ సభలో ఖమ్మం కు చెందిన ప్రముఖ కవి రచయిత డాక్టర్ బుక్కా సత్యనారాయణకు సాహితీ సేవ సామాజిక సేవ వివిధ రంగాలలో సేవలు అందించినందుకుగాను సత్యనారాయణకు ప్రజా కవి బిరుదుతో తెలుగు సంస్కృతి సాహితీ జాతీయ పురస్కారంతో సభలో వ్యవస్థాపకులు చైర్మన్ బ్రహ్మ శ్రీ డాక్టర్ మాచవరం గౌరీ శంకర్ వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అందజేసి సత్కరించారు. బుక్కా సత్యనారాయణ గతంలో 15 ప్రపంచ స్థాయి అవార్డులు 24 జాతీయ స్థాయి అవార్డులు 32 రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులచే ప్రపంచ తెలుగు మహాసభలలో పురస్కారాలు, జిల్లా స్థాయిలో గౌరవ జిల్లా కలెక్టర్ జిల్లా న్యాయమూర్తులు ప్రభుత్వ అధికారులు ఇతర సాహితీ సంస్థలు సాహితీవేత్తలచే పురస్కారాలు పొందారు. 2025 మే నెలలో న్యూఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్ రోడ్లో కేంద్రస్థాయి అధికారులచే డాక్టరేట్ పురస్కారం 2025 లో సుందరయ్య కళానిలయం హైదరాబాదులో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి తమిళనాడు మాజీ



గవర్నర్ ఇతర ప్రముఖులచే స్వర్ణ నంది పురస్కారం. 2026 లో విశాఖపట్నంలో జీవిత సాఫల్య పురస్కారాలు పొందారు. మట్టి మనుషుల మౌనం నివురుగప్పిన నిజం పుస్తకాలు రచించి ప్రచురించారు. సామాజిక సేవలు అన్నదానాలు రక్తదానం పేదలకు దుస్తుల పంపిణీ కోవిడ్ 19 సమయంలో మున్సిపల్ కార్మికులకు జర్నలిస్టులకు పేదలకు నిత్యవసర వస్తువుల పంపిణి కవులకు రచయితలకు పుస్తకాల ముద్రణలో సహాయం అందించుట ఇతర సామాజిక సేవలు అందిస్తున్నారు. సాహితీ క్షేత్రాన్ని సుసంపదం చేసే క్రమంలో తనదైన ముద్రలతో కొనసాగుతూ దీనులను హీనులను అణచివేతకు అన్యాయాన్ని గురవుతున్న ప్రజల పక్షం వహించి పెత్తందారీ విధానాలపై ప్రజాస్వామిక పోకడలపై కలాన్ని ఖడ్గంగా చేసి సాగుతున్న కవి సత్యనారాయణ వయసు శరీరానికి గాని మనసుకు కాదంటూ 66 ఏళ్ల వయసులోనూ ఉత్సాహాన్ని ఉరకలు పెట్టిస్తూ సాగడం గర్వించదగ్గ విషయం. సాహిత్యం అంటే అంతులేని తపన నిరంతర ఆవలింప చేసుకున్న వారు సత్యనారాయణ.

సత్యనారాయణ తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ సాధించేంతవరకు పోరాడిన ఘనుడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వివిధ జిల్లాలలో జరిగిన సాహిత్య ప్రపంచస్థాయి మహాసభలలో ప్రముఖ సాహితీవేత్తలు జీవి పూర్ణచందు గుత్తికొండ సుబ్బారావు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అప్పటి శాసనమండలి స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ గజల్ శ్రీనివాస్ కొలకలూరి ఇనాక్ చేతుల మీదుగా ఎన్నో పురస్కారాలు పొందియున్నారు. తెలుగు సంస్కృతి సాహితీ సంస్థ వారి ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాల సభలో ముఖ్యఅతిథిగా తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు కాసోజు శంకరమ్మ ప్రత్యేకఅతిథులుగా డాక్టర్ దైవజ్ఞ శర్మ డాక్టర్ సూరేపల్లి విజయ్ డాక్టర్ విశ్వనాథ శాస్త్రి ఈ కార్యక్రమమునకు హాజరైనారు.

## కృష్ణానదిపై వంతెన నిర్మించాలి ప్రజావాణిలో గ్రామస్థుల వినతి



**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:** తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అనుసంధానించేలా అడవిదేవులపల్లి మండల శివారులోని కృష్ణానదిపై శాశ్వత వంతెన నిర్మించాలని కోరుతూ గ్రామస్థులు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల నోడల్ అధికారి,ఎంపీడీవో హందానీకి వినతిపత్రం అందజేశారు. కృష్ణానదిపై వారధి నిర్మిస్తే రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు ప్రయాణ దూరం,సమయం తగ్గుతాయని గ్రామస్థులు పేర్కొన్నారు. ముఖ్యంగా మిర్చి రైతులకు గుంటూరు మార్కెట్ చేరుకోవడం మరింత సులభమవుతుందని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా వ్యయం తగ్గడంతో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. అదేవిధంగా వంతెన అందుబాటులోకి వస్తే పారిశ్రామిక రంగానికి సరుకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకుంటాయని పేర్కొన్నారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి కూడా వారధి దోహదపడుతుందని తెలిపారు. ప్రజల దీర్ఘకాలిక అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని కృష్ణానదిపై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం ఉన్నతస్థాయిలో చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరారు

## క్రీడల్లో ప్రతిభా చాటిన మలక్పేట్ కార్వాన్ విద్యార్థులు

### ఎంజేపీటీ మలక్పేట్ అండ్ కార్వాన్ ప్రిన్సిపాల్ టి.శ్వేత



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** హైదరాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సౌత్ జోన్ చే నిర్వహించిన అండర్ -14, అండర్-18 విభాగాల ఆటల పోటీలలో మహాత్మ జ్యోతిరావు పూలే మలక్పేట్ కార్వాన్ విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాలలో గెలుపొందడం ప్రేమని ప్రిన్సిపాల్ టి.శ్వేత తెలిపారు. అండర్ -18 విభాగంలో శ్రీనాథ్ ప్రథమ బహుమతి , వరుణ్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే 400- మీటర్స్ షాట్ పుట్ లో సురేందర్, అండర్ -14 విభాగంలో 600 మీటర్స్ లో సంతోష్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపలు టి .శ్వేత, ఏటీపీ రవి శేఖర్,డి డబ్ల్యూ జోష్ణ వ్యాయామ ఉపాధ్యాయులు పీడీలు ఎం సతీష్,పి హేమంత్ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

## సింగల్ యూస్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధం



**భీంగల్,అక్షిత న్యూస్ :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పురపాలక సంఘం లో సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకూడదని తీర్మానం చేయడం జరిగింది, సి.డి.ఎం.ఏ మరియు జిల్లా కలెక్టర్ యొక్క ఆదేశాల మేరకు భీంగల్ పట్టణంలోని హోటల్స్, టిఫిన్ సెంటర్స్, బేకరీ,ఫాస్ట్ ఫుడ్ సెంటర్,కిరాణా షాప్, పండ్లు కూరగాయలు , మాంసం అమ్మే షాపు లు మరియు అన్ని రకాల వ్యాపార సముదాయాల

యజమానులకు తెలియజేయునది ఏమనగా సింగల్ యూస్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించడం జరిగినది. కావున అన్ని రకాల వ్యాపారాలు నిర్వహించే యజమానులు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వినియోగించకూడదని తెలియజేయడమైనది. ఒకవేళ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వినియోగించినట్లయితే మున్సిపల్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించడంతోపాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ గజానంద్ తెలియజేశారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## చౌటుప్పల్ కోర్టు జడ్జి శాలిని పదోన్నతిపై బదిలీ



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** యాదాద్రి జిల్లా,చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి రాచర్ల శాలిని సబ్ జడ్జిగా పదోన్నతి పొంది హైదరాబాద్ వెళ్తున్న సందర్భంగా సోమవారం చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి సత్కరించారు. ఈ సందర్భంగా బార అసోసియేషన్ అధ్యక్షులు తాడూరు పరమేష్, పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ... చౌటుప్పల్ కోర్టులో 14 రోజులు పనిచేసి పదోన్నతి పొంది బదిలీపై వెళుతున్నందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు .చౌటుప్పల్ కోర్టులో జడ్జిగా పనిచేసిన కొద్ది రోజులలో చాలా కేసులను త్వరితగతిన పూర్తి చేసినందుకు సంతోషకరంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ సోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు పిట్టల బిక్షమయ్య, సహాయ కార్యదర్శి మక్కాల నరసింహ, స్పోర్ట్స్ సెక్రెటరీ దేశగొని శ్రీశైలం కార్యవర్గ సభ్యులు నకరికంటి జ్యోతి, ఎండి ఖయ్యూం పాషా, పిల్లలమర్రి కిరణ్, మాజీ అధ్యక్షులు, ఎలమొని శ్రీనివాస్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, బాల్యం వెంకట చలపతి, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, రాధాకృష్ణరావ్, కానుగుల వెంకటయ్య, రాపోలు వేణు, జల్లా రమేష్, జక్కర్తి శేఖర్, చామట్ల జంగయ్య, గంగాదేవి రవీందర్, రాఘవేంద్ర, భరత్ చంద్ర, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 12వేలు ఇవ్వాలి**

**(సిఐటియు) జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య**



**నాంపల్లి, అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆటో డ్రైవర్ తో పాటు రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని (సిఐటియు) జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలో ఆటో డ్రైవర్ల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య జిల్లా కమిటీ సభ్యులు ఏదుళ్ళ సునీత హాజరైన వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చదువుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక అప్పులు సభ్యులు చేసుకుని ఆటో కొనుక్కొని నడుపుతున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ద్వారా ప్రమాద బీమా ఆరోగ్య బీమా పిల్లలకు స్కాలర్షిప్స్ పెన్షన్ లాంటి సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి స్కీం లో భాగంగా ఆటో డ్రైవర్ల ఉపాధి కోల్పోవడంతో సంవత్సరానికి 12 వేలు జీవన భృతి ఇస్తానన్న హామీని వెంటనే నిలబెట్టుకోవాలని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 2019 మోటార్ వాహన చట్టం కార్మికుల మెడమీద ఉరితాడు లాగా మారిందని విమర్శించారు. డీజిల్ పెట్రోల్ ధరలు స్పేర్ పార్ట్స్ ధరలు పెరగడంతో ఆటో కార్మికుల బతుకులు అగమ్యకువచ్చినంగా మారుతున్నాయని వీరి నాదుకోవడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆటో రంగ కార్మికుల పొట్టలు కొట్టే విధంగా ఎలక్ట్రానిక్ ఆటోలను ప్రవేశపెట్టి గమ్యానికి చేర్చే పద్ధతిని మానుకోవాలని ఓలా ఉబర్ లాంటి గుత సంస్థలను నిషేదించాలని కోరారు. ఈనెల 24 నుండి జరిగే ఆటోల రాష్ట్ర వ్యాప్త బందులో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకురాలు ఎదుళ్ళ సునీత, ఆటో యూనియన్ నాయకులు ఆవుల వెంకటయ్య, బుష్పాక వెంకటేశ్వర్లు, నారపాక విజయ్, పగడాల అంజయ్య, బైరగోని అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘ భవనాన్ని సమాజ అభివృద్ధికి వేదికగా వినియోగించాలి

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** యాదవ సంఘ భవనాన్ని సమాజ అభివృద్ధికి వేదికగా వినియోగించాలని సూచించారు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని పోతన్ పల్లి గ్రామంలో ముడా నిధులతో నిర్మించిన యాదవ సంఘం భవనాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అంతకుముందు గ్రామంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి, లబ్దిదారులకు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న యాదవ సంఘ భవనాన్ని పూర్తి చేసుకోవాలని యాదవ సోదరులు, గ్రామ పెద్దలు, నాయకులు కోరిన వెంటనే ముడా ద్వారా రూ.15 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో దాదాపు 300 యాదవ కుటుంబాలు నివసిస్తున్న నేపథ్యంలో, వారి అవసరాల కోసం సంఘ భవనం ఉండాలన్న ఉద్దేశంతో ముడా చైర్మన్ లక్ష్మన్



యాదవ్‌ను కోరగా, ఆయన రూ.15 లక్షల నిధులు మంజూరు చేయించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆ నిధులతో ప్రస్తుతం యాదవ సంఘ భవనాన్ని అద్భుతంగా నిర్మించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

యాదవ సంఘ భవనాన్ని కేవలం భవనంగా కాకుండా, యాదవ సమాజం ఐక్యతకు, సామాజిక కార్యక్రమాలకు వేదికగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అందరూ కలిసిమెలిసి అన్ని రకాల కార్యక్రమాలను నిర్వహించుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో సంఘానికి అవసరమైన మరిన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. యాదవ సమాజ అభివృద్ధితో పాటు కొత్త తరానికి నాణ్యమైన విద్య అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన యాదవ సంఘ పెద్దలను కోరారు. పిల్లల విద్యాభ్యాసానికి ప్రాధాన్యత ఇచ్చి, భవిష్యత్ తరాలకు మంచి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా యాదవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, యాదవ సంఘం నాయకులు వెంకట నర్సయ్య, పోతన్ పల్లి గ్రామ సర్పంచ్ మాధవ రెడ్డి, మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు రాజు గౌడ్, నాయకులు రవీంధర్ రెడ్డి, సాయిలు యాదవ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రామచంద్రయ్య, శేఖర్ రెడ్డి, నర్సింహులు, మల్లు అనిల్ రెడ్డి, ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి, గోవింద్ యాదవ్, రవీందర్, ఎంపిడిఓ శ్రీమతి కరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు గుంతలమయం.. ఫ్లైఓవర్ ఎటుపాయె?

**తిరుమలగిరి కేంద్రంలో వాహనదారుల నరకయాతన పట్టించుకోని అధికారులు.. ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు ముప్పు!**



**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గౌరెల్లి,వలిగొండ నుండి తొర్రూరు, భద్రాచలం వరకు నేషనల్ హైవే 930పి రోడ్డు మరమ్మత్తులు జరిగినప్పటికీ, తిరుమలగిరి మున్సిపాలిటీ పట్టణ పరిధిలోకి వచ్చేసరికి పరిస్థితి దారుణంగా మారింది. పట్టణంలోని ప్రధాన చౌరస్తా నుండి తొర్రూరు రోడ్డుకు, అలాగే చౌరస్తా నుండి మోత్కూరు రోడ్డుకు వెళ్లే మార్గాలు పూర్తిగా గుంతలమయంగా మారాయి.

**వర్షపు నీటితో నిండిన మృత్యుకూపాలు:**

ఇటీవల కురిసిన వర్షాలకు ఈ పెద్ద పెద్ద గుంతల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. ఏ వైపు గుంత ఉందో తెలియక నిత్యం వేలాది సంఖ్యలో వచ్చే పోయే వాహనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడిపోతూ తీవ్ర గాయాలపాలవుతున్నారు. రాత్రి వేళల్లో ఈ ప్రమాదాల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటోంది.

**సర్వీస్ రోడ్ల ఆక్రమణ -- నడిరోడ్డుపై గుంతలు:**

రోడ్డుకు ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్లు పూర్తిగా ఆక్రమణకు గురయ్యాయి. వాటిని టిఫిన్ సెంటర్లు, ఆటోల నిలుపుదల స్థలాలుగా మార్చేయడంతో సాధారణ వాహనాలు వెళ్లడానికి వీలు లేకుండా పోయింది. దీనివల్ల మధ్యలో ఉన్న గుంతల రోడ్డు పైనే ప్రయాణించాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారి పరిస్థితి ఇంత అధ్వానంగా ఉన్నా, సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**ఫ్లైఓవర్ వివాదం.. ప్రజల ప్రాణాలతో చెలగాటం:**

తిరుమలగిరి పట్టణంలో ఫ్లైఓవర్ (పైవంతెన) నిర్మిస్తామని చెప్పి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలను అరికట్టడానికి ఫ్లైఓవర్ నిర్మాణం అత్యంత అవసరమని నియోజకవర్గ, మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. అయితే, ఇక్కడి కొందరు వ్యాపారస్తులు మాత్రం ఫ్లైఓవర్ వద్దు అంటూ ధర్నాలు చేస్తుండటంతో ఈ ప్రాజెక్టు నిలిచిపోయింది. వ్యాపారుల ప్రయోజనాల కంటే ప్రజల ప్రాణాలు ముఖ్యమని, ఫ్లైఓవర్ నిర్మించకపోతే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడినట్లే అవుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులు వెంటనే స్పందించాలి:**

నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిన తిరుమలగిరి చౌరస్తా రోడ్డు గుంతలను అధికారులు వెంటనే స్పందించి యుద్ధప్రాతిపదికన పూడ్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఫ్లైఓవర్ వివాదాన్ని పరిష్కరించి, త్వరగా నిర్మాణ పనులు ప్రారంభించి వాహనదారుల, ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానిక ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

# కంది శ్రీ బాలాజీ బ్లడ్ సెంటర్‌పై పలు అనుమానాలు....?

**వైద్యుల పర్యవేక్షణ లేకుండానే రక్త సేకరణ జరుగుతోందా?**

**అనుమతి లేని భవనంలో ల్యాబ్ నిర్వహణ జరిగిందా? మీడియా కథనాలు వెలువడగానే ల్యాబ్‌ను హడావుడిగా తరలించారా?**

**లైసెన్స్ పునరుద్ధరణ నుంచి వైద్య సిబ్బంది హాజరు వరకు ఎన్నో ప్రశ్నలు..**

**సమగ్ర విచారణకు ప్రజల డిమాండ్**




**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** కంది మండల పరిధిలోని శ్రీ బాలాజీ బ్లడ్ సెంటర్ నిర్వహణపై అనుమానాలు మరింత ముదురుతున్నాయి. బ్లడ్ సెంటర్‌లో రక్త సేకరణ, పరీక్షలు, నిల్వ వంటి అత్యంత కీలకమైన ప్రక్రియలు నిబంధనల ప్రకారం జరుగుతున్నాయా? అర్హత కలిగిన వైద్యాధికారులు, శిక్షణ పొందిన సాంకేతిక సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉన్నారా? బ్లడ్ సెంటర్‌కు సంబంధించిన ల్యాబొరేటరీ కార్యకలాపాలు అనుమతులు ఉన్న ప్రదేశంలోనే నిర్వహిస్తున్నారా? అనే ప్రశ్నలు ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికే బ్లడ్ సెంటర్ నిర్వహణపై పలు ఆరోపణలు, అనుమానాలతో కథనాలు వెలువడగా.. తాజాగా బ్లడ్ సెంటర్‌లో కాకుండా సమీపంలోని మరో భవనంలో ల్యాబ్ నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు మరింత కలకలం రేపుతున్నాయి. సోషల్ మీడియాలో ఈ అంశంపై కథనాలు, చర్చలు వెలువడిన అనంతరం శుక్రవారం రాత్రి హడావుడిగా ల్యాబ్ సామగ్రిని తరలించి తిరిగి బ్లడ్ సెంటర్‌లో ఏర్పాటు చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే ఈ విషయం వాస్తవమా? ఆ భవనంలో ల్యాబ్ ఎందుకు నిర్వహించారు? అక్కడ ల్యాబ్ నిర్వహించేందుకు సంబంధిత అనుమతులు ఉన్నాయా? కథనాలు వెలువడిన తర్వాతే ఎందుకు తిరిగి తరలించారు? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

**ల్యాబ్ మార్పు వెనుక అసలు కథేంటి?**

బ్లడ్ సెంటర్‌కు సంబంధించిన పరీక్షలు, రక్త నమూనాల నిర్వహణ వంటి కీలకమైన కార్యకలాపాలు ఎక్కడ జరుగుతున్నాయన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. బ్లడ్ సెంటర్‌కు అనుబంధంగా ఉన్న ల్యాబ్ మరో భవనంలో కొనసాగితే దానికి సంబంధిత అనుమతులు ఉన్నాయా? ఆ భవనం అధికారిక రికార్డుల్లో ల్యాబొరేటరీగా నమోదైందా? అక్కడ రక్త నమూనాల పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన సదుపాయాలు,




భద్రతా ప్రమాణాలు ఉన్నాయా? అనే అంశాలపై సమగ్ర తనిఖీ జరగాల్సిన అవసరం ఉంది.

స్థానికుల ఆరోపణల ప్రకారం.. బ్లడ్ సెంటర్‌పై అనుమానాలు వెలువడిన వెంటనే శుక్రవారం రాత్రి ల్యాబ్‌ను మరో భవనం నుంచి తిరిగి బ్లడ్ సెంటర్‌లోకి తరలించినట్లు చెబుతున్నారు. అదే నిజమైతే.. అసలు ల్యాబ్‌ను అక్కడ ఎందుకు ఏర్పాటు చేశారు? అధికారులు తనిఖీ చేసే అవకాశం ఉందన్న భయంతోనే తరలించారా? లేక సాధారణ నిర్వహణలో భాగంగానే తరలించారా? అన్నది విచారణలో తేలాల్సి ఉంది.

**వైద్యాధికారులు ఎక్కడ? ఎవరి పర్యవేక్షణలో రక్త సేకరణ?**

బ్లడ్ సెంటర్‌లో వైద్యాధికారుల నియామకం, వారి హాజరు, విధుల నిర్వహణపై కూడా స్థానికులు అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. గతంలో వైద్యాధికారులుగా ఉన్న వారిలో ఒకరైన డాక్టర్ సుమంత్ రెడ్డి మృతి చెందినట్లు స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి. మరో వైద్యాధికారి అనిల్ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు.

ఈ నేపథ్యంలో ప్రస్తుతం శ్రీ బాలాజీ బ్లడ్ సెంటర్‌లో నియమిత వైద్యాధికారి ఎవరు? ఆయన విధులకు క్రమం తప్పకుండా హాజరవుతున్నారా? రక్త సేకరణ సమయంలో వైద్యుడి ప్రత్యక్ష పర్యవేక్షణ ఉంటుందా? అనే ప్రశ్నలకు సమాధానం కావాల్సి ఉంది. వైద్య నిపుణుల పర్యవేక్షణకు సంబంధించి నిబంధనలు అమల్లో ఉన్న సమయంలో.. ఆ నిబంధనలు పాటించకుండా రక్త సేకరణ జరిగిందా? అన్న ఆరోపణలు నిజమైతే అది అత్యంత తీవ్రమైన అంశంగా మారే అవకాశం ఉంది.

అసలు ల్యాబ్ ఎక్కడ నిర్వహించారు? ఎందుకు మరో భవనంలో నిర్వహించారు? కథనాలు వెలువడిన వెంటనే ఎందుకు తిరిగి తరలించారు? ప్రస్తుతం బ్లడ్ సెంటర్‌ను ఎవరి వైద్య పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు? లైసెన్స్ చెల్లుబాటులో ఉందా? నిబంధనలన్నీ పాటిస్తున్నారా? వంటి ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆరోపణలు నిజమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆరోపణల్లో వాస్తవం లేకుంటే అధికారిక తనిఖీ ద్వారా అనుమానాలను నివృత్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. బ్లడ్ సెంటర్ నిర్వహణపై నెలకొన్న అనుమానాలకు తెరదించి, వాస్తవాలను ప్రజల ముందుంచాల్సిన బాధ్యత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులపై ఉంది. సమగ్ర తనిఖీ నివేదికను బహిర్గతం చేసి ప్రజల ఆరోగ్య భద్రతపై భరోసా కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# చౌటుప్పల్ హైవే బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలి

**ఆర్డీఓకు వినతిపత్రం అందజేత**

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుర్వి యాదయ్య గౌడ్**



**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో కొనసాగుతున్న జాతీయ రహదారి బ్రిడ్జి, రోడ్డు నిర్మాణ పనులను అధికారులు వేగవంతం చేసి, ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం చౌటుప్పల్ ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విజయవాడ--హైదరాబాద్ జాతీయ రహదారి మీదుగా నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా, వలిగొండ, మునుగోడు, నారాయణపూర్, ధర్మోజిగూడెం, గుజ్జ తదితర ప్రాంతాల నుంచి చౌటుప్పల్‌కు వచ్చే ప్రజలు కూడా ఇదే మార్గాన్ని వినియోగిస్తున్నారని సుర్వి యాదయ్య గౌడ్ తెలిపారు. బ్రిడ్జి, రోడ్డు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా పెరిగి ప్రయాణికులు గంటల తరబడి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమవుతోందని, నిర్మాణ ప్రాంతంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ ప్రాంతంలో సరైన బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు, రాత్రివేళల్లో లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, సంబంధిత ఆర్అండ్‌బీ అధికారుల పర్యవేక్షణలో చేపట్టాలని సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం, నాణ్యత లోపాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు.

రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చౌటుప్పల్‌లో జరుగుతున్న బ్రిడ్జి, రోడ్డు పనులను పరిశీలించేందుకు ఇప్పటివరకు రాకపోవడం దురదృష్టకరమని సుర్వి యాదయ్య గౌడ్ విమర్శించారు. అలాగే భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఢిల్లీకే పరిమితమయ్యారని ఆరోపించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించి పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

బ్రిడ్జి, రోడ్డు నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడంతో పాటు, పనులు పూర్తయ్యే వరకు ట్రాఫిక్‌ను సక్రమంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చౌటుప్పల్ ఆర్డీఓకు అందజేసిన వినతిపత్రంలో కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్, మునుగోడు బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షులు నల్పరాజు రమేష్, మండల నాయకులు బోయ శ్రీరాములు, ధర్మోజిగూడెం గ్రామ అధ్యక్షులు బత్తుల సింహాద్రి, నారాయణపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ భిక్షం, గుజ్జ గ్రామ శాఖ అధ్యక్షులు సత్తయ్య, నాయకులు పొట్ట జంగయ్య, సుర్వి లింగస్వామి గౌడ్ లు పాల్గొన్నారు.

## విద్య అనేది ఒక మనిషి జీవితాన్ని మార్చే సాధనం

**డీఐఈఓ జాదవ్ గణేష్ కుమార్**

**ఇచ్చోడలో అధ్యాపకుల క్లస్టర్ స్థాయి సమావేశాలు**




**ఇచ్చోడ అక్షిత న్యూస్:** విద్య అనేది ఒక మనిషి జీవి తాన్ని మార్చే సాధనం అని డీఐఈవో జాదవ్ గణేష్ కుమార్ అన్నారు. ఆ విద్యలో నాణ్యత లేకపోతే, ఆ సర్టిఫికేట్ కు విలువ ఉండదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ రంగా సంస్థల్లోని జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు క్లస్టర్ స్థాయి సమావేశాలను సోమవారం స్థానిక ప్రభు త్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ బీ. శంకర్ అధ్యక్షత వహించారు. రెండు రోజుల పాటు సమావేశాలు నిర్వ హించనున్నారు. క్లస్టర్ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా డీఐఈఓ పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగు పర్చేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని, మెరుగైన బోధన పద్ధతులను ఈ ప్రోగ్రా ములో పంచుకోవాలని ఆయన సూచించారు. విద్యా ప్రమాణాలను మెరుగు పర్చడానికి ప్రతి అధ్యాపకుడు కృషి చెయ్యాలన్నారు. ఈ సమావేశంలో డీఏఎంఓ సభ్యులు సునీల్, సత్య నారాయణ ఉపేందర్ రెడ్డి, లక్ష్మణ్, వనజ, గంగాధర్, కేజీబీవీ మోడల్ స్కూల్, ఎంజేపీ, టీటీడబ్ల్యు ఆర్జేసీ, టీఎస్ డబ్ల్యుఆర్ జేసీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, పీజీటీ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అందని ఏఐ ఆధారిత బోధన

**గిఫ్ట్ ఏ స్మైల్‌లో బాగంగా రోబో టీచర్‌ను అందించిన కేటీఆర్**



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించాలనే ఉద్దేశంతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్రంలోనే తొలిసారిగా హ్యూమనాయిడ్ రోబో టీచర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా ఈ రోబో టీచర్‌ను విద్యార్థులకు కానుకగా అందించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో పనిచేసే ఈ రోబో విద్యార్థులతో సంభాషించడం, వారు అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం, పాఠ్యాంశాలను సులభంగా వివరించడం వంటి సామర్థ్యాలను కలిగి ఉందని అప్పట్లో వెల్లడించారు. దీంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాంకేతిక ఆధారిత బోధన అందుబాటులోకి వస్తుందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆశించారు.అయితే రోబో టీచర్‌ను ప్రారంభించిన రోజులు గడుస్తున్న విద్యార్థులకు ఆశించిన స్థాయిలో రోబో ద్వారా బోధన అందడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన ఈ సాంకేతిక సదుపాయం ప్రస్తుతం విద్యార్థులకు ఉపయోగపడకపోవడం పట్ల విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో తీసుకొచ్చిన రోబో టీచర్ కేవలం ప్రదర్శనకే పరిమితం కాకుండా ప్రతిరోజూ విద్యార్థులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని రోబో టీచర్ ద్వారా విద్యార్థులకు క్రమం తప్పకుండా బోధన అందేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. కోట్లాది రూపాయల విలువైన సాంకేతిక పరికరం నిరుపయోగంగా ఉండకుండా, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన ఏఐ ఆధారిత బోధన అందేలా సంబంధిత అధికారులు, పాఠశాల యాజమాన్యం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను, రేషన్ పంపిణీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్)లో భాగంగా ఓటర్లకు నోటీసుల పంపిణీ, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ సరుకుల పంపిణీ తీరును జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు.

మొదట బల్మూరు మండల కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు నోటీసుల పంపిణీ జరుగుతున్న తీరును పరిశీలించారు. సంబంధిత అధికారులు, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా నోటీసుల పంపిణీని నిర్దేశిత నిబంధనల ప్రకారం పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరుకు సమాచారం అందేలా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

నోటీసులు అందుకున్న ప్రతి ఓటర్ విధిగా తమకు సంబంధించిన పత్రాలను సమర్పించేలా



చర్యలు తీసుకోవాలని అనంతరం ఆ ధ్రువపత్రాలను విధిగా ఎన్నికల సంఘం వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ బిఎల్ఓ లను ఆదేశించారు.

అనంతరం అచ్చంపేట పట్టణంలోని 12వ నంబర్ రేషన్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. రేషన్ దుకాణంలో సరుకుల నిల్వలు, పంపిణీ ప్రక్రియ, లబ్ధిదారులకు అందుతున్న రేషన్ వివరాలను పరిశీలించారు. ముఖ్యంగా మూడు నెలలకు సంబంధించిన రేషన్ పంపిణీ ప్రక్రియపై అధికారులను, రేషన్ డీలర్‌ను ఆరా తీశారు. ఇప్పటివరకు ఎంతమంది లబ్ధిదారులకు రేషన్ అందించారు, ఇంకా ఎంతమందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాలను తెలుసుకున్నారు.

రేషన్ పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ నిబంధనల మేరకు రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియతో పాటు రేషన్ పంపిణీని సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీఓ యాదగిరి, ఆయా మండలాల తాహసిల్దార్లు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 21 ఫిర్యాదులు స్వీకరణ : జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 21 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షిత బ్యూరో, మంచిర్యాల :** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న అల్పాహారం పోషక విలువలతో సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల కేంద్రీకృత వంటశాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఈ క్రమంలో హరే కృష్ణ ఫౌండేషన్ వారు కార్యక్రమం నిర్వహణకు ముందుకు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు ఉదయం వేళలో పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, ఏకాగ్రత, విద్యాభ్యాసానికి తోడ్పడుతుందని తెలిపారు. అనంతరం ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 23.75 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజల సంక్షేమంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కుట్టు మిషన్లకు గంగపుత్ర మహిళలు దరఖాస్తు చేసుకోవాలి



**కాశిబుగ్గ , అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధి కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ల పథకాన్ని గంగపుత్ర మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర అన్నారు.గంగపుత్ర సమాజానికి చెందిన అర్హత కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లను అందించే ఈ పథకం ద్వారా మహిళలు ఇంటి వద్ద నుంచే కుట్టు వృత్తిని చేపట్టి స్వయం ఉపాధి పొందేందుకు మంచి అవకాశం లభిస్తుందని తెలిపారు.

## చోరీలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు




**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ కమిషనరేట్ పరిధిలో చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగ మిల్స్ కాలనీ,సిసిఎస్ పోలీసలు సంయుక్తంగా సొమవారం అరెస్టు చేసారు. నిందితుడి నుండి సుమారు 12 లక్షల విలువ గల 70.19 గ్రాముల బంగారు అభరణాలు, 527.9గ్రాముల వెండి, 29,875 రూపాయలు నగదు, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

చోరీకి పాల్పడిన అంతర్ రాష్ట్ర నిందితుడి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్ రామకృష్ణ,మీల్స్‌కాలనీ ఇన్స్ స్పెక్టర్ తో పాటు క్రింగ్ సిసి ఎస్. మీల్స్ కాలనీ సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.